క్లుప్తంగా

పాఠశాలను మూసేయొద్దు



ప్యాటగడ్డ పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ప్యాటగడ్డ ప్రాథమిక పాఠశాలను మూసే యద్దని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాంబ్రహ్మం, హన్మంతును డిప్యుటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పాఠశాల వద్దకు చేరుకొని ఉపాధ్యాయులను తరలించొద్దని నిరసన వ్యక్తం చేశారు.

కంప్యూటర్ అందజేత



కంప్యూటర్‌ను అందిస్తున్న యువకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని జీడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థులు, యువకులు కలిసి కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేశారు. శనివారం ఈ సందర్భంగా హెచ్‌ఎం పద్మ మాట్లాడుతూ.. యువత ఇలా ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వినయ్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

దాతల సహాయం మరువలేనిది



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ

శివ్వంపేట(నర్సాపూర్): పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహాయం మరువలేనిదని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. శివ్వం పేటలోని ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ నాయకు డు నవీన్‌గుప్తా ముందుకు వచ్చారు. అందుకు సంబంధించి భవన నిర్మాణ పనులను శని వారం దాతతో కలిసి ఎంఈఓ పరిశీలించారు.

ప్రమోషన్లు కల్పించాలి

చిన్నశంకరంపేట(మెదక్): విద్యాశాఖలో వివిధ హోదాల్లో ప్రమోషన్లు నిర్వహించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. శనివారం నార్సింగి మం డలంలో వివిధ పాఠశాలల్లో తపస్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిం చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్య క్ష కార్యదర్శులు మల్లేశ్, భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు నాగవేందర్, మనోహర్, వెంకటేశ్, స్వామి, ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, రాజు, ప్రవీణ్, పద్మ, శ్రీకృప తదితరులు ఉన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

సగర సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిలు

రామాయంపేట(మెదక్): సెప్టెంబర్ నాలుగున హైదరాబాద్‌లో జరుగనున్న సగర సంఘం రాజకీయ చైతన్య సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సందిల సాయిలు పిలుపునిచ్చారు. శనివారం చిత్తా రమ్మ ఆలయంలో జరిగిన సంఘం సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. సగరులు రాజ కీయంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేశ్, జిల్లా కోశాధికారి బాలకిషన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తు, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి శ్రీకాంత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బెనిఫిట్స్ ఇప్పించండి



నిరసన తెలుపుతున్న కార్మికురాలి కుమారులు

మెదక్ మున్సిపాలిటీ: పారిశుద్ధ్య కార్మికురాలు దుర్గమ్మ కుమారులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికు లుగా పనిచేస్తున్న దుర్గమ్మ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందింది. ఆమె మరణించి ఐదు నెలలవుతున్నా... ఎలాంటి బెనిఫిట్స్, ఉద్యోగం ఇవ్వలేదని ఆమె కుమారులు ప్రభాకర్, గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. స్పం దించిన మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

ఏం పరిష్కరించారో చెప్పండి?

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల డిమాండ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: గత మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ఏం పరిష్కరించారో చెప్పాలని కౌన్సిలర్ సమీయొద్దీన్ ప్రశ్నించారు. శనివారం మెదక్ మున్సిపల్ సాధా రణ సర్వసభ్య సమావేశం చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సి లర్ సమీయొద్దీన్ మాట్లాడుతూ.. వెంకట్రావ్‌నగర్ కాలనీలో ఓపెన్ ప్లాట్లలో నీరు నిలిచిపోయి దోమలు పెరిగిపోతున్నాయి. దీంతో డెంగీ వ్యాధు లతో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నా.. అధికా రులు పట్టించుకోవడం లేదన్నారు. కౌన్సిలర్ అకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని ఆరోపించారు. కౌన్సిలర్ కల్యాణి మాట్లాడుతూ.. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలన్నారు. మున్సిపల్ పరిధిలో పసుపులేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికా ర్జున్ మాట్లాడుతూ.. దోమలతో ప్రజలు అనారో గ్యాల బారినపడుతున్నారని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దోమల నివారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

స్పెషల్ డ్రైవ్ చేపడుతాం:
చంద్రపాల్, చైర్మన్, మెదక్ మున్సిపాలిటీ

డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగిపోతున్నా యన్నారు. స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు. 32 వార్డుల్లో 8వ వార్డులకు ఒక టీం ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్, కౌన్సిలర్లు లక్ష్మీనారా యణ గౌడ్, జయరాజ్, లింగం, లక్ష్మి, గాయత్రి, జయశ్రీ, వేదవతి,, శంసున్నీసా బేగం, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన లేదు

మెదక్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరి గిన సాధారణ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు జరగాల్సి ఉంది. కానీ సమయ పాలన ఎవరూ పాటించలేదు. ఎవరికి వారు తమ ఇష్టారీ తిగా వచ్చారు. దీంతో 45 నిమిషాలు ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. మెదక్ మున్సిపల్ పరి ధిలో 32 మంది కౌన్సిలర్లు ఉండగా, సమావేశానికి మాత్రం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతోపాటు 16 మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు.

ఫోన్లకు బానిసలు కావొద్దు

మెదక్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్

- సైబర్ నేరాలతో పాటు ఆయా అంశాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ సుభాష్ చంద్రబోస్

నర్సాపూర్ రూరల్: నేటి యువత సెల్‌ఫోన్లకు బాని సలు అయి జీవితాలను నాశనం చేసుకోకూడదని మెదక్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, పోలీస్ బృందంతో సైబర్ నేరాలతో పాటు ఆయా అంశాలపై అవగాహన డీఎస్పీ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్ష్యం లేని చదువు గమ్యం లేని ప్రయాణం వంటిదని, ప్రతీ విద్యార్థి కష్టపడి చదు వుకొని అనుకున్న ఉద్యోగం సంపాదించాలన్నారు. యువతులు తమ ఫొటోలను స్టేటస్‌లో, ఫేస్‌బుక్ పెట్టడంతో సైబర్ నేరగాళ్లు అసభ్యకరంగా మార్ఫిం గ్ చేసి, నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేస్తే పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలిపారు. పోలీస్ కళాబృందం ప్రదర్శనల ద్వారా విద్యార్థులు చదువుతో పాటు మంచి సంస్కారం అలవర్చుకొని ఉన్నతంగా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని వివరిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ , ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేశ్ కుమార్, ఎస్‌ఐ శ్రీనివాస్, పోలీస్ కళాబృందం, అధ్యాపకులు రుక్మిణీ దేవి, శ్రీనివాస్, రమేశ్, హేమంత్ కుమార్, మహేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హుల దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రేషన్‌కార్డు లేని రైతు రుణమాఫీ దరఖాస్తు పరిశీలిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. రుణమాఫీ విష యంలో రేషన్ కార్డు లేని కుటుంబాలకు చెందిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ విస్తరణాధికారిణిలు శ్రీలత, కావేరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రైతు రుణమాఫీ

వెల్దుర్తి(తూప్రాన్): రుణమాఫీ కాని రైతులు ఆం దోళన చెందొద్దని, త్వరలో అందరికి వస్తుందని కౌడిపల్లి డివిజన్ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు. మాసాయిపేట మండలంలోని అచ్చంపేట, రామంతాపూర్, మాసాయిపేట, కొప్పులపల్లి గ్రామాల్లో రుణమాఫీ కాని రైతుల కుటుంబసభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించారు.

పాఠశాల స్థలం కబ్జాను అడ్డుకోవాలి



కౌడిపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపే టలో ఎస్టీ గురుకుల పాఠశాలకు కేటాయించిన స్థలం కబ్జా కాకుండా చూడాలని కాంగ్రెస్ నాయ కులు తహసీల్దార్ అంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ.. ఎస్టీ గురుకుల పాఠశాల కోసం 2014లో భుజిరంపే టలోని సర్వేనంబర్ 595లో 7.30 ఎకరాల భూమిని కొందరు నాయకులు, రైతులు కబ్జా చేశారని చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు సాహెబ్‌పాషా, భుజిరంపేట మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

చేసిన సేవలు గుర్తిండిపోతాయి



శివ్వంపేట(నర్సాపూర్): వామనశర్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శివ్వంపేట(నర్సాపూర్): ఉద్యోగరీత్యా చేసిన సేవలు ఎల్లకాలం గుర్తిండి పోతాయని చండి ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం దయానందరెడ్డి అన్నారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన తెలుగు పండితుడు శాస్త్రుల వామనశర్మను ఉపాధ్యాయ బృందం శనివారం సన్మానించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఉన్నారు.

టేక్మాల్(మెదక్): మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ యూసుఫ్ పదవి విరమణ సందర్భంగా ఎంపీడీఓ రియాజొద్దీన్ ఆధ్వర్యంలో ఆయన్ను సన్మానించారు. ఇందులో తహసీల్దార్ తులసీరాం, ఎంపీడీఓ శంకర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేసిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తన పదవీ కాలం ముగియడంతో వారికి శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల కేం ద్రంలోని వంజరి సంఘం ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్లు సుగుణమ్మ, లక్ష్మి, సీతామాలక్ష్మి, ఆయాలు ఐలమ్మలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మి సన్మానించారు.

శనేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో శనేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



శివ్వంపేట(నర్సాపూర్): హోమంలో పాల్గొన్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మక న్నలోని శనేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఉమాశంకరశర్మ, రవిప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారికి తైలాభిషేకం చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

చాకరిమెట్లలో శని త్రయోదశి

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం ఆఖరి శనివారం కావడంతో పంచామృత అభిషేకం, మృత్యుంజయ హోమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్య క్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకుడు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

తూప్రాన్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. శని వారం పట్టణ పరిధిలోని పోతరాజుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెంకట మధుసూదన్ పదవి విరమణ సందర్భంగా హెచ్‌ఎం దంపతు లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చానాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

కిష్టయ్య సేవలు మరువలేనివి

కౌడిపల్లి(నర్సాపూర్): వాచ్‌మెన్ కిష్టయ్య సేవలు మరువలేనివని, అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని డీటీడీఓ నీలిమ అన్నారు. శనివారం కౌడిపల్లి ఎస్టీ హాస్టల్, ఆశ్రమ పాఠశాల వాచ్‌మెన్ కిష్టయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా డీటీడీఓ ముఖ్యఅతి థిగా హాజరై కిష్టయ్య, లక్ష్మి దంపతులను సన్మానిం చారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ జయరాజ్, ఉపాధ్యాయులు , పీఈటీ పాసీల్, ఏఎన్‌ఎం వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



చిలప్‌చెడ్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అధికార కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. శనివారం చిలప్‌చెడ్ రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరస్వామి, నాయకులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

శివ్వంపేట(నర్సాపూర్): తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సం ఘటన మండల కేంద్రం శివ్వంపేటలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వజ్జే మల్లేశ్ కొ త్త ఇల్లు నిర్మించుకొని, అందులో నివాసం ఉం టున్నాడు. పాత ఇంటిలోని వస్తువులు, సామ గ్రి అందులోనే ఉంచాడు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాత ఇంటికి వేసిన తాళం పగలగొట్టి అల్మారాలోని రూ.8 వేల నగదు, రెండు పట్టు చీరలు దొంగలించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. చోరీ స్థలాన్ని పోలీసులు, క్లూస్ టీం పరిశీలించారు.

పెరిగిన పన్నులతో ఆందోళన వద్దు

మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ

తూప్రాన్: మున్సిపల్ పరిధిలో పెరిగిన ఇంటి, వాణిజ్య, వ్యాపార సంస్థల పన్నులతో ఆం దోళన చెందొద్దని, తగ్గించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతికృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. పెరిగిన పన్నులను తగ్గిం చేందుకు కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రజలు అభ్యంతరాలుంటే నేరుగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరి శీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎల్ఈడీ బల్బుల అందజేత

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్ నగర్‌లో గ్రామస్తుడు, గ్రామ పంచాయతీకి తనవంతుగా సహాయం అందజేశాడు. శని వారం గ్రామానికి చెందిన శేరిగొల్ల రవికుమార్ యాదవ్ గ్రామ పంచాయతీకి రూ. 1.20లక్షల విలువ గల 50 ఎల్ఈడీ బల్బులు, వైర్, సామ గ్రి, గడ్డిమందు ఇతర వస్తువులను గ్రామస్తుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో కారోబార్ వెం కన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలి



నిజాంపేట(మెదక్): వెంకటపూర్.కెలో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజలందరూ కులమతా లకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని ఆర్ఐ.శర ణప్ప, ఏఎస్ఐ.విఠల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేటలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అనంతరావు, పం చాయితీ కార్యదర్శి తదితరులున్నారు.

పౌరహక్కులపై అవగాహన

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఉప్పులింగా పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ లాయక్, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకటపూర్.కె గ్రామంలో..

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కె. వెంకట పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనం గా నిర్వహించారు. మండల ఆర్ఐ గంగాధర్‌గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

వెల్మకన్నలో..

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామస్తులంతా కుల, మతాలకు అతీతంగా కలిసి ఉండాలని ఎస్ఐ రంజిత్‌రెడ్డి సూచించారు. మండలంలోని వెల్మక న్నలో సివిల్ రైట్స్‌డేను నిర్వహించారు. కార్యక్రమం లో ఆర్ఐ శ్రీహరి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

వెల్దుర్తి(తూప్రాన్): రాబోయే వినాయక చవితి సం దర్భంగా పందిరి, మండపాలు ఏర్పాటు చేసుకో వాలని అనుకునే వారు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఎస్ఐ రాజు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో అప్లికేషన్ పూర్తి చేసిన తర్వాత మండప నిర్వాహకులు అప్లికేషన్ ఫారంతో పాటు కంప్యూట ర్‌లో రూపొందించిన అక్నాలెడ్జ్‌మెంట్‌ను పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలన్నారు.

నిబంధనలు పాటించాలి

టేక్మాల్(మెదక్): మండలంలోని గ్రామాల్లో వినా యకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలని ఇన్‌చార్జి ఎస్ఐ దయానంద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... మండపాల అనుమతి కోసం సెప్టెంబర్ 6 వరకు సైట్‌లో అప్లై చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలతో పాటూ ఫైర్ సేఫ్టీ కూడా పాటించాలన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభం



రేగోడ్(మెదక్): పోటీలు ప్రారంభిస్తున్న అధికారులు



కౌడిపల్లి(నర్సాపూర్): భుజిరంపేటలో..

రేగోడ్(మెదక్): మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీలను మండల కేంద్రం లో శనివారం నిర్వహించారు. మండల స్థాయి అం డర్ 14, అండర్ 17,అండర్ 19 వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఆయా ఉన్నత పాఠశాలల విద్యా ర్థులు క్రీడా పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల నోడల్ అధికారి గురునాథ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సుశీల, ప్రేమ్ ప్రసాదరావు, పీఈటీ శోభ, సీఆర్‌పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలస్థాయి ఎస్‌జీఎఫ్ బాలికల క్రీడలను భుజిరంపేట ఉన్నత పాఠశా లలో ప్రారంభించారు. అండర్ 17, అండర్ 14లో కబడ్డీలో భుజిరంపేట, రాయిలాపూర్ ప్రథమ, ద్వి తీయ స్థానాలు గెలుపొందాయి. ఖోఖోలో అండర్ 17,అండర్ 14లో భుజిరంపేట, కౌడిపల్లి బాలికల పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుపొందారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం రమాకాంత్, పీడీ రమేష్‌కుమార్, పీఈటీలు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆలయంలో సప్తభజన**

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర కాశీవిశ్వే రాలయంలో శ్రావణమాస చివరి శనివారం కావ డంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సప్తభజన ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకుడు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, సప్తభజన నిర్వహించారు. ఇందులో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థులకు కంటి పరీక్షలు**

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని చిల్వేర జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు కం టి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉంటే చికిత్స అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోవర్ధన్, హెచ్‌ఎం లక్ష్మణ్ పాల్గొన్నారు. .

◆ **ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు**

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపే టలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కం ట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ జ్ఞానజ్యోతి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ.. మూడు, నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కంట్రోల్ రూంలో మంగళవారం వరకు సిబ్బంది విడతల వారీగా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో గిర్దావర్ ధన్‌సింగ్ ఫోన్ నంబర్ 90143 73231లో సంప్రదించాలన్నారు.

◆ **తప్పుల సవరణకు 7వ తేదీ ఆఖరు**

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని రైతులకు ఎవరికైనా రుణమాఫీ విషయంలో తప్పొప్పుల సవరణకు ఈనెల 7 వరకు అవకాశం ఉందని వ్యవసాయా ధికారి రాం ప్రసాద్ తెలిపారు. శనివారం ప్రభుత్వం ప్రకటించిన రూ.రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు నోడల్ ఆఫీసర్‌ను సంప్రదించాలని, బ్యాం కులో ఏవైనా తప్పులు ఉంటే నోడల్ అధికారులు సరిచేస్తారని అన్నారు.

◆ **బీజేపీ సభ్యత్వం ముమ్మరంగా చేయాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో బీజేపీ సభ్యత్వం ముమ్మరంగా చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి అన్నారు. శనివారం కౌడిపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. అన్ని గ్రామాలు, తండాల్లో 33 శాతం తగ్గకుం డా సభ్యత్వం చేసి సత్తాచాటాలన్నారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, రాజేం దర్, రాకేష్ అశోక్, కవితరెడ్డి, మహిపాల్ తది తరులు పాల్గొన్నారు.

◆ **సన్మానం**

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి మాధవి అన్నారు. శనివారం అల్లాదుర్గం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ పదవి విరమణ సందర్భంగా సన్మానించారు. కార్య క్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్యామ్‌రావ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **రుణమాఫీ వివరాల సేకరణ**

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ గ్రామంలో రుణమాఫీ సర్వేలో భాగం గా రైతుల వివరాలు సేకరించామని మండల వ్యవ సాయ అధికారి యాదగిరి తెలిపారు. కార్యక్రమం లో ఏఈఓ దివ్య, రైతులు ఉన్నారు.

◆ **భక్తిశ్రద్ధలతో చండీహోమం**



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని మహంకాళి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలను చేసి, మధ్యాహ్నం హోమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ **టీఆర్‌టీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా మహేశ్వర్ ఎన్నిక**

నిజాంపేట(మెదక్): నిజాంపేట్ మండల టీఆర్‌టీ ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా సిద్దుల మహేశ్వర్ ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగే పెన్షన్ విద్రోహ దినాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులం దరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేశపతి మోహన్‌శర్మ, మండల అధ్యక్షుడు నవీన్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పేటలో భారీ వర్షం**

పెద్దశంకరంపేట(మెదక్): అల్పపీడన ప్రభావంతో మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం గంట పాటు భారీ వర్షం కురిసింది.